సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
# ప్రజల అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com

**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 307 పేజీలు: 6 ఆదివారం 23 -3-2025 వెల: 5/రూ -

# జస్టిస్ వర్మపై విచారణ

ఆదేశాలు జారీ చేసిన సీజేఐ సంజీవ్ ఖన్నా.. సమగ్ర విచారణకు త్రిసభ్య కమిటీ

కమిటీలో పంజాబ్, హిమాచల్ సీజేలు, కర్ణాటక న్యాయమూర్తి

సుప్రీం వెబ్‌సైట్‌లో అంతర్గత కమిటీ నివేదిక, వర్మ వివరణ.. వీడియోలోని ఫొటోలు

2018లోనే వర్మపై ఆర్థిక కేసు.. రూ.97.85 కోట్ల రుణం దుర్వినియోగం



2లో

# అమెరికా గుడ్ల వేట

**భారీగా దిగుమతి చేసుకునే యత్నం**

**తుర్కియే, దక్షిణ కొరియాతో చర్చలు**

వాషింగ్టన్: గుడ్ల కొరతతో గుడ్లు తేలేస్తున్న అమెరికా సమస్య నుంచి గట్టెక్కేందుకు వాటిని భారీగా దిగుమతి చేసుకునే పనిలో పడింది. ఇందుకోసం తుర్కియే, దక్షిణ కొరియాలను సంప్రదిస్తోంది. తక్షణం కోట్లాది గుడ్లను పంపేలా వాటితో ముమ్మరంగా చర్చలు జరుపుతున్నట్టు వ్యవసాయ మంత్రి బ్రూక్ రోలిన్స్ శుక్రవారం వెల్లడించారు. పలు ఇతర దేశాలతోనూ మాట్లాడుతున్నట్టు చెప్పుకొచ్చారు. అమెరికా తమను కూడా సంప్రదించినట్టు పోలండ్, లిథువేనియా వంటి దేశాలు ధ్రువీకరించాయి. బర్డ్‌ఫ్లూ తదితరాలతో కోళ్ల




# నెలాఖరులోగా నిధులు తెచ్చుకోవాలి

- కేంద్రంతో సత్వరం సంప్రదింపులు జరపాలి
- ఆర్థిక శాఖకు సీఎం చంద్రబాబు ఆదేశం
- కేంద్ర ప్రాయోజిత పథకాలు, కేంద్ర నిధులపై సమీక్ష

అమరావతి, :ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా కేంద్రం నుంచి రావాల్సిన నిధులను తెచ్చుకోవాలని ఆర్థిక శాఖను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక శాఖపై శనివారం సీఎం సమీక్ష నిర్వహించారు. కేంద్రప్రాయోజిత పథకాలు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై అధికారులతో చర్చించారు. కేంద్ర పథకాలకు సంబంధించి 5 శాఖలకు నిధులు రావాల్సి ఉందని అధికారులు సీఎంకు వివరించారు. కేంద్రంతో సత్వరం సంప్రదింపులు జరిపి, రావాల్సిన నిధులను మార్చి 31లోగా తెచ్చుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సాధారణంగా ఏటా మార్చి నెలలో కేంద్రం నుంచి రాష్ట్రాలకు అధిక నిధులు వస్తుంటాయి. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న గ్రాంట్లు, పథకాల నిధులను ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఇచ్చేయాలన్న ఉద్దేశంతో కేంద్రం కూడా రాష్ట్రాలకు సహకరిస్తుంది. ఈ నేపథ్యంలో గురువారం నుంచి ఇప్పటి వరకు కేంద్రం నుంచి ఏపీకి వివిధ పథకాలకు సంబంధించి రూ. 7,000 కోట్ల వరకు నిధులొచ్చాయి. నెలాఖరులోగా మరో రూ. 7,000 కోట్ల నిధులు

- మిగతా 2వ పేజీలో

# మరో పాతికేళ్లు సీట్లు పెంచొద్దు



- ఉత్తరాది ముందు ద్వితీయ శ్రేణి పౌరులమైతాం
- అడ్డుకోడానికి దక్షిణాది ఐక్య పోరాటం చేయాలి
- ఉన్న సీట్లతోనే పునర్విభజన.. రాష్ట్రమే యూనిట్
- అక్కడి జనాభా ఆధారంగా సీట్ల హద్దులు
- 50% పెంచితే మాకు 33% సీట్లు ఇవ్వాల్సిందే
- వాటిని దక్షిణాదికి ప్రొ రేటా ప్రకారం పంచవచ్చు
- జనాభా ఆధారంగా పునర్విభజనకు వ్యతిరేకం
- జేఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

చెన్నై, :"జనాభా దామాషా ప్రాతిపదికన పునర్విభజనను దక్షిణాది వ్యతిరేకిస్తోంది. బీజేపీ ప్రతిపాదిస్తున్న ఈ పద్ధతిలో పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల్లోని మనం రాజకీయ గళం కోల్పోతాం. ఉత్తరాది మనల్ని ద్వితీయ శ్రేణి పౌరులుగా తగ్గించి వేస్తుంది. అప్పుడు ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీసగఢ్ వంటి రాష్ట్రాలు ఆధిపత్యం చెలాయిస్తాయి" అని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మనం దీనికి అంగీకరించకూడదని, దీనికి వ్యతిరేకంగా దక్షిణాది ప్రజలు,

- మిగతా 2వ పేజీలో



స్టాలిన్ మీటింగ్‌లో పాల్గొన్న

# అందరికీ అవినీతి చరిత్ర

**బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను: బండిసంజయ్**

హైదరాబాద్: స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడించారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు.

మిగతా 2లో

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

**నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సీఎం**

**రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం**



హైదరాబాద్: దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్,

- మిగతా 2వ పేజీలో



# తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే

ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం

ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం

కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్

గజ్వేల్: రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు .

# దేశం యావత్తూ ఎపి వైపు చూస్తోంది

**కష్టపడే చంద్రబాబే మాకు నిరంతర స్ఫూర్తి**

**ఆయన బాటలోనే అభివృద్ధి వైపు అడుగులు**

**వాననీటిని ఒడిసిపడితే రాయలసీమ..ఇక రతనాల సీమే**

**పూడిచెర్ల గ్రామంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**అభివృద్ధి కోసం ప్రజలు కూడా కలసి రావాలన్న పవన్ కళ్యాణ్**

కర్నూలు: దేశం మొత్తం ఇప్పుడు ఏపీ వైపు చూస్తోందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కష్ట సమయంలో కూటమిని గెలిపించారని.. 175 సీట్లలో 164 సీట్లు కూటమికి ఇచ్చారన్నారు. ఎన్డీయే కూటమిని 21 ఎంపీ స్థానాల్లో గెలిపించారని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతం కావడానికి అనుభవజ్ఞుడైన చంద్రబాబే కారణమన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు కోరుకుంటారని.. ముఖ్యమంత్రి

2లో



# మరో పాతికేళ్లు సీట్లు పెంచొద్దు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలు, నేతలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. పునర్విభజన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో ఏర్పాటు చేసిన జేపీసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పునర్విభజనపై అందరినీ ఏకతాటిపైకి ఉతెచ్చిన స్టాలిన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ప్రధాని మోదీ మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పేయి విధానాన్ని పాటించాలి. మరో 25ఏళ్లపాటు లోక్‌సభ సీట్లలో ఎలాంటి మార్పు తీసుకురావద్దు. సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా పునర్విభజన చేపట్టాలి. సీట్లు పెంచవద్దు. ఉన్న సీట్లతోనే పునర్విభజన ప్రక్రియ చేపట్టాలి. 1976లో ఇందిరాగాంధీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇలానే చేసింది. లేకపోతే, రాష్ట్రాల మధ్య రాజకీయ అసమతౌల్యాలు వచ్చేవి. 2001లో వాజ్‌పేయి సర్కారూ దానినే పాటించింది. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా అలాగే చేయగలరా!?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇలా పునర్విభజనకు రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకోవాలని, రాష్ట్రాల్లోని జనాభా ఆధారంగా చేపట్టాలని, నగరాలు, గ్రామాల జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్ల హద్దులను మార్పు చేయాలని సూచించారు. 'ప్రొ రేటా' విధానం కూడా దక్షిణాదికి నష్టమే కలిగిస్తుందని, రాజకీయ అంతరాలను



పెంచుతుందని వివరించారు. ప్రొ రేటా విధానంలో సీట్ల మధ్య తేడా కేంద్ర ప్రభుత్వ ఏర్పాటును నిర్ణయిస్తుందని, ఒక్క సీటు కూడా కీలకంగా మారుతుందని, ఒక్క సీటుతో కేంద్ర ప్రభుత్వం పడిపోయిన చరిత్ర మన దేశంలో ఉందని గుర్తు చేశారు. అందుకే, ప్రొ రేటా విధానం కూడా దక్షిణాది రాజకీయ ప్రయోజనాలకు భంగం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాలను శిక్షించే విధానానికి కేంద్రం స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ నిర్మాణంలో 50 ఏళ్లపాటు అందించిన సేవలకు దక్షిణాదిని అభినందించాలని, మనకు కొంత వెనక్కి చెల్లించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాలతో సంబంధం లేకుండా చిన్న, ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సీట్లను ఏర్పాటు చేసినట్లే దక్షిణాదికి అవకాశమివ్వాలని అన్నారు.

**లోక్‌సభలో 33 శాతం సీట్లు ఇవ్వండి**

"లోక్‌సభలో ప్రస్తుతం 543 సీట్లున్నాయి. వీటిలో దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య 130 మాత్రమే. ఇది మొత్తం సీట్లలో 24 శాతమే. పునర్విభజన తర్వాత ఏర్పడే నూతన లోక్‌సభలో మాకు 33 శాతం సీట్లు ఇవ్వాలనేది దక్షిణాది రాష్ట్రాల డిమాండ్. పునర్విభజనతో 50 శాతం సీట్లను పెంచాలని బీజేపీ భావిస్తే.. 272 సీట్లు పెరుగుతాయి. అప్పుడు మొత్తం లోక్‌సభ సీట్ల సంఖ్య 815 అవుతుంది. ఇందులో దక్షిణాది రాష్ట్రాలకు 33 శాతం.. అంటే 272 సీట్లు ఇవ్వాలి. వీటిని దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరిలకు ప్రొరేటా ప్రాతిపదికన పంచవచ్చు. మిగిలిన సీట్లను ఉత్తరాది, ఇతర రాష్ట్రాలకు కేంద్రం తన అభిమతం మేరకు పంచవచ్చు" అని సీఎం రేవంత్ ప్రతిపాదించారు. అనుకున్న దానికంటే దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్య తగ్గిస్తే అది దేశ రాజకీయ రంగంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, తాజా జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్యను పెంచాలని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సూచించారు.

**ఎక్కువ నిధులిస్తూ.. తక్కువ పొందాలా?**

"దేశ ఖజానాకు మనం పెద్ద మొత్తంలో నిధులిస్తూ తక్కువ మొత్తాన్ని పొందుతున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి తమిళనాడు రూపాయి చెల్లిస్తే 29 పైసలే వెనక్కి వస్తోంది. అదే.. యూపీకి రూపాయికి రూ. 2.73బీ మధ్యప్రదేశ్‌కు రూ. 1.73బీ బిహార్‌కు రూ. 6.06 వెనక్కి వస్తున్నాయి. కర్ణాటకకు కేవలం 14 పైసలు, తెలంగాణకు 41పైసలు, కేరళకు 62 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయి" అని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు, పన్ను చెల్లింపులను క్రమంగా తగ్గిస్తోందని తప్పుబట్టారు. జనాభాను నియంత్రించాలని 1971లో కేంద్రం నిర్ణయించినప్పటి నుంచీ దక్షిణాది రాష్ట్రాలు అమలు చేశాయని, ఉత్తరాదిలోని పెద్ద రాష్ట్రాలు విఫలమయ్యాయని గుర్తు చేశారు.

# దేశం యావత్తూ ఏపి వైపు చూస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

స్ఫూర్తితోనే తాను పనిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను పటిష్ఠం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. గెలుపులోనే మనుషులను లెక్కించం.. కష్ట సమయంలోనూ ఎలా ఉన్నారనే చూస్తాం. కష్ట సమయంలో బలంగా నిలబడినందునే విజయం సాధించాం. ఈ విజయం రాష్ట్ర ప్రజలు, యువత, మహిళలకు దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల ఫారం పాండ్ నిర్మాణంలో భాగంగా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకానికి ప్రధానంగా కావాల్సింది కష్టపడి పనిచేయడమే అని తెలిపారు. రాయలసీమలో నీటి కష్టాలు అధికంగా ఉండేదన్నారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమ లో లేదన్నారు. మే నెలలోపూ లక్షా 55 వేల నీటి కుంటలు పూర్తి కావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. వర్షాల సమయంలో లక్షా 55 వేల నీటి కుంటలు నిండితే ఒక టీఎంసీ నీల్లు వస్తాయన్నారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్లు- రాయలసీమ రతనాల సీమ అవ్వాలన్నారు. అభివృద్ధి కొందరికే పరిమితం కాదని.. అందరికీ కావాలన్నారు. ఒకే రోజు 13326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. పని చేసే సత్తా ఉందని.. పని కోసం దిశానిర్దేశర చేసే ఏ స్వార్థం లేని వ్యక్తులు కావాలన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం కోరుకున్న విధంగా.. ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు ఇచ్చిన శాఖలను బలంగా చేయాలని ఒకే రోజు 13326 గ్రామసభలు నిర్వహించి.. అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామన్నారు. పంచాయతీరాజ్ పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు మంత్రివర్గం పరిపాలనా సంస్కరణలను ఆమోదించిందన్నారు. గ్రామీణ ప్రజల జీవితాన్ని మెరుగుపరిచేందుకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మందికి ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామన్నారు. ఈ పథకం కింద రూ. 9.5 కోట్లు- ఖర్చు చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఉపాధి ఆర్థికత స్థిరత్వం కల్పించేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందే ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగింది. రూ. 1600 కోట్ల వ్యయంతో రోడ్లను నిర్మించినట్లు- చెప్పారు. 100 మందికిపైగా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామన్నారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీరుతో పాటు మౌలిక వసతులు కల్పించినట్లు- తెలిపారు. లక్షా 55 వేల పంట కుంటలు నిండితే మనకు ఇబ్బంది ఉండదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. రాయలసీమ రతనాల సీమ కావాలి.. అభివృద్ధి కొందరికే కాకుండా అందరికి కావాలని తెలిపారు. అభివృద్ధిలో చంద్రబాబు నాయకత్వంలో ముందడుగు వేస్తున్నాం.. 16 వేల కోట్లతో 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించాం.. ఇజ్రాయెల్ ప్రపంచానికే డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ ఇచ్చింది.. నీటి కుంటలు సద్వినియోగం చేసుకుంటే పెద్ద ప్రాజెక్టులు వచ్చే వరకు వినియోగించుకోవాలి.. నా ఫారంలో నీటికుంటలు తవ్వుకున్నాను.. పాలేకర్ వ్యవసాయ విధానం అనుసరించాలి.. సగటు రైతులా మాట్లాడుతున్నాను.. ఉపాధి దొరక్కపోతే, సినిమాల్లో ఛాన్స్ ఇవ్వకుంటే నేను నర్సరీలో పని చేయాలనుకున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# జస్టిస్ వర్మపై విచారణ



న్యూఢిల్లీ, మార్చి 22: అగ్నిప్రమాదంతో వెలుగులోకి వచ్చిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టల ఉదంతంపై భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా విచారణకు ఆదేశించారు. ఢిల్లీ హైకోర్టు సీజే జస్టిస్ డీకే ఉపాధ్యాయ్ శుక్రవారం ఇచ్చిన అంతర్గత విచారణ నివేదిక మేరకు.. శనివారం త్రిసభ్య కమిటీని నియమించారు. సమగ్ర విచారణ జరపనున్న ఈ కమిటీలో పంజాబ్-హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ శీల్‌నాగు, హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ జీఎస్ సంధావాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అను శివరామన్ ఉన్నారు. వర్మ అంశంపై సుప్రీంకోర్టు ఓ ప్రకటనను విడుదల చేస్తూ.. "జస్టిస్ యశ్వంత్ వర్మపై తప్పుడు సమాచారం, వదంతులు వ్యాప్తి చెందుతున్నాయి" అని పేర్కొంది. సుప్రీంకోర్టు ఇలా ఆధారాలను అప్‌లోడ్ చేయడం మొదటిసారి కాగా.. పూర్తి పారదర్శకత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో వివరించింది. జస్టిస్ వర్మ వివరణలో.. తాను ఆ క్లిప్పింగ్‌లను చూసి, షాక్‌కు గురైనట్లు తెలిపారు. "ఆ దృశ్యాలు మా ఇంటి వద్ద జరిగిన ప్రమాదానివి కాదు. నాపై కుట్ర జరిగినట్లు స్పష్టమవుతోంది" అని వివరణ ఇచ్చారు. కాగా.. ఈ ఉదంతం వెలుగులోకి రాగానే సీజేఐ కొలీజియం భేటీని ఏర్పాటు చేయడానికి ఓ వీడియో క్లిప్పింగ్ ప్రధాన కారణం అని తెలుస్తోంది. ఈనెల 14న వర్మ ఇంట్లో అగ్నిప్రమాదం జరిగినప్పుడు అక్కడికి చేరుకున్న పోలీసులు ఆ వీడియోను చిత్రీకరించినట్లు సమాచారం. ఆ తర్వాత ఆ క్లిప్పింగ్‌ను ఉన్నతాధికారులకు పంపగా.. వారు సీజేఐకి చేరవేశారు. ఆ క్లిప్పింగ్ ఆధారంగానే వర్మ బదిలీ, అంతర్గత విచారణకు కొలీజియం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**అలా ప్రకటించలేదు: ఫైర్స్ డీజీ**

జస్టిస్ వర్మ ఇంట్లో ఎలాంటి నోట్లకట్టలు లభించలేదని తాను ప్రకటన చేసినట్లు పలు మీడియాల్లో కథనాలు వచ్చాయని, అవి అసత్యమని ఢిల్లీ అగ్నిమాపక విభాగం డైరెక్టర్ జనరల్ అతుల్ గర్గ్ స్పష్టంచేశారు. తాను అలా చెప్పలేదని వివరించారు.

**సింభోలీ షుగర్ మిల్స్ కేసులో వర్మ**

2018లోనే ఓ ఆర్థిక వ్యవహారంలో వర్మ నిందితుడిగా ఉండగా.. గత ఏడాది ఆ కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఉత్తరప్రదేశ్‌లోని ఘాజియాబాద్‌లో ఉన్న సింభోలీ షుగర్ మిల్స్(ఎసఎసఎం)కు వర్మ 2012 వరకు నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహరించేవారు. పరికరాలు, పనిముట్లు అందించే ఉద్దేశంతో చెరుకు రైతులకు నగదు పంపిణీ చేస్తామని పేర్కొంటూ ఓరియెంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ వద్ద ఎస్ఎసఎం రూ. 97.85 కోట్ల రుణం తీసుకుంది. ఆ మొత్తాన్ని రైతులకు ఇవ్వకుండా.. ఇతర ఖాతాలకు బదిలీ చేసింది. రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో.. 2012లోనే ఈ ఎస్ఎసఎం బ్యాంకు ఖాతాను నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్(ఎన్‌పీఏ) ఆర్‌బీఐ ప్రకటించింది. దీనిపై 2018లో సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ కేసులో వర్మను పదో నిందితుడిగా సీబీఐ పేర్కొంది. ఆ తర్వాత దర్యాప్తు మందకొడిగా సాగి.. కేసు మూతపడింది. 2024 ఫిబ్రవరిలో ఆ కేసును తిరిగి దర్యాప్తు చేయాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆ ఆదేశాలను కొట్టివేసింది. దీంతో.. సీబీఐ దర్యాప్తు నిలిచిపోయింది. ప్రయాగ్‌రాజ్‌లో 1969 జన్మించిన యశ్వంత్ వర్మ మధ్యప్రదేశ్‌లోని లా యూనివర్సిటీ నుంచి 1992లో న్యాయశాస్త్రంలో పట్టభద్రులయ్యారు. అదే సంవత్సరం అలహాబాద్ హైకోర్టులో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. 2006 వరకు అక్కడే ప్రత్యేక న్యాయవాదిగా పనిచేశారు. 2012-13లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి ప్రధాన స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 2014లో అదనపు న్యాయమూర్తిగా నియమితులై.. 2016లో అలహాబాద్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేశారు. 2021 అక్టోబరు 11 నుంచి ఢిల్లీ హైకోర్టులో పనిచేస్తున్నారు. కాగా.. శుక్రవారం నుంచి వర్మ సెలవులో ఉన్నారని సమాచారం. ప్రస్తుతం ఆయన ఢిల్లీ హైకోర్టులో సేల్స్ ట్యాక్స్, జీఎస్టీ, కంపెనీ అప్పీళ్లు వంటి కేసులను విచారించే కీలక ధర్మాసనానికి నేతృత్వం వహిస్తున్నారు.

# తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమ య్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

# నెలాఖరులోగా నిధులు తెచ్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

రావాల్సి ఉందని ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు.

**మంత్రి ఫరూక్‌కు సీఎం పరామర్శ**

మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఫరూక్ ఇంటికి శనివారం బాబు వెళ్లారు. ఇటీవల ఫరూక్ సతీమణి షెహనాజ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి ఫరూక్, కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించి ధైర్యం చెప్పారు.

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తారం

(మొదటి పేజీ తరువాయి)

సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు. సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అమెరికా గుడ్ల వేట

(మొదటి పేజీ తరువాయి)

సంఖ్య బాగా తగ్గడం అమెరికాలో గుడ్ల కొరతకు దారి తీసింది. దాంతో వాటి ధరలు కొద్ది నెలలుగా చుక్కలనంటడం తెలిసిందే. డజను గుడ్లకు 5 డాలర్లు, అంతకుమించి వెచ్చించాల్సి వస్తోంది. షికాగో వంటి ప్రధాన నగరాల్లో 9 నుంచి 10 డాలర్ల దాకా ధరలు ఎగబాకాయి. అంతంత పెట్టి కొనలేక చాలామంది ఏకంగా కోళ్లనే పెంచుకుంటున్నారు. దాంతో గుడ్ల ధరలను నేలకు దించే మార్గాలపై ట్రంప్ సర్కారు మల్లగుల్లాలు పడుతోంది. ఇందుకోసం 100 కోట్ల డాలర్లతో నిధి ఏర్పాటు వంటి పలు చర్యలు తీసుకున్నా పెద్దగా ఫలితం కన్పించడం లేదు. రెండు నెలల్లో దేశీయంగా కోళ్ల సంఖ్య పెరిగి సమస్య చక్కబడుతుందని రోలిన్స్ ఆశాభావం వెలిబుచ్చారు. బర్డ్‌ఫ్లూ దెబ్బకు గత రెండున్నరేళ్లలో అమెరికాలో కనీసం 20 కోట్ల కోళ్లను వధించారు. దాంతో చుక్కలనంటిన గుడ్ల ధరలు ఇటీవలి అధ్యక్ష ఎన్నికల్లో కూడా ట్రంప్‌కు అస్త్రంగా కూడా మారాయి. తాను పగ్గాలు చేపట్టగానే వాటికి ముకుతాడు వేస్తానని ప్రకటించారు.

# మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు



**హైదరాబాద్:** కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.

3

సామాన్యుడి ఆయుధం

అస్త్రం

T/AP/2024/0304/1072/41

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రకాశం - బాపట్ల

ఆదివారం 23 -3-2025



## వీడియో మేకింగ్‌లో గీతం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

సింగరాయకొండ అస్త్రం ప్రతినిధి: వీడియో మేకింగ్ పోటీల్లో సింగరాయకొండ గీతం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు.బిట్స్ బిలాని హైదరాబాద్ క్యాంపస్ లో శనివారం జరిగిన నేషన్ వైడ్ స్కూల్స్ వీడియో మేకింగ్ కాంపిటీషన్లో సింగరాయకొండ గీతం స్కూల్ విద్యార్థులు పోటీ చేయగా మొదటి బహుమతి జీవని, రెండవ బహుమతి చంద్రమౌళి, మూడవ బహుమతి రిషిత గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు ఐఐటీ ప్రొఫెసర్ కర్మరే, ఇషాంత్ దుబే చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు గీతం స్కూల్ చైర్మన్ లక్ష్మణ్ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్ రాజు జనసేన పార్టీలో చేరిక

### హర్షం వ్యక్తం చేసిన గూడంశెట్టి రవికుమార్



పామూరు, అస్త్రం, మార్చి 22: చంద్రశేఖరపురం మండలం కోవిలంపాడు గ్రామమునకు చెందిన చంద్రశేఖరపురం మాజీ జెడ్పిటిసి మాసిపోగు డేవిడ్ తమ్ముడు వైజాగ్ 36వ వార్డు మున్సిపల్ కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్ రాజు దంపతులు సౌత్ ఎమ్మెల్యే వంశీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలో చేరారు పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం పట్ల చంద్రశేఖరపురం మండల జనసేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా మిత్రుడు రాజు పార్టీలో చేరడం పట్ల నాకు సంతోషం కలిగిందని ఆయన కోవిలంపాడు గ్రామం నుండి వైజాగ్ లో వ్యాపార రీత్యా స్థిరపడి రాజకీయంగా అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజాసేవకు అంకితమై 36వ మున్సిపల్ కార్పొరేటర్ గా ఎన్నికై ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అందరి ప్రశంసలు పొందారని తెలిపారు జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యముగా పనిచేస్తారని అన్నారు ఈ సందర్భంగా మా మిత్రుడు జనసేన పార్టీలో చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దాసరి మల్లికార్జున రావు దర్శి ఆదినారాయణ మాదినేని శ్రీనివాసులు





చంద్రశేఖరపురం, అస్త్రం, మార్చి 22: కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జననీ చారిటబుల్ ట్రస్టు శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారముతో ఈ నెల 23న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండలంలోని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిఎస్పురం మండల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర %ంష% సెల్ కార్యదర్శి దాసరి మల్లిఖార్జున రావు మండల టీడీపి యువ నాయకులు నాయకులు దర్శి ఆదినారాయణ మరియు ఐటీడీపి మండల కోఆర్డినేటర్ మాదినేని శ్రీనివాసులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం కనిగిరి అమరావతి గ్రౌండ్ నందు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రముఖ కంటి వైద్య నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలను గుర్తించి కంటి ఆపరేషన్ అవసరమైన వారిని శంకర్ కంటి వైద్యశాల నందు కంటి ఆపరేషన్లు చికిత్స చేయిస్తారని కంటి సంబంధిత వ్యాధిగ్రస్తులు కంటి వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా







ఒంగోలు. అస్త్రం ప్రతినిధి : జిల్లాలో అన్ని వర్గాల ప్రజలను, రైతుల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ కార్యక్రమాలను పటిష్టంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఒంగోలులోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జల శక్తి కేంద్రాన్ని శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ శ తమీమ్ అన్సారియా, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ లతో కలిసి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న నీటి సంరక్షణ కార్యక్రమాల నమూనాలను పరిశీలించారు. అనంతరం జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో నిర్మించనున్న రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా డ్వామా కార్యాలయంలో జలశక్తి కేంద్రాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ప్రకాశం జిల్లా మొత్తం క్షామపీడిత ప్రాంతమని, జిల్లాలో నీటి సంరక్షణ చాలా అవసరం అని అన్నారు. భావితరాలకు నీటిని అందించాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈరోజు అత్యంత సంపద ఏదైనా ఉందంటే అది నీరేనని మంత్రి అన్నారు. సమస్త జీవకోటికి నీరే ప్రాణాదారమని, భావితరాలకు నీరందించాల్సిన బాధ్యత మనదే అని మంత్రి అన్నారు. ప్రజలకు జీవనాధారమైన నీటి సంపదను సంరక్షించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. వాతావరణ సమతుల్యం దెబ్బతినడం, పచ్చదనాన్ని నిర్మూలించడం వంటి కారణాల వలన నేడు మనమంతా నీటిని నిల్వ చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా కరువు ప్రాంతాల్లో పంటకుంటలు, చెక్ డ్యామ్ లు, ఇంకుడు గుంతల నిర్మాణాలతో పాటు ఇంటి రూఫ్ వాటర్ ని నిల్వ చేసేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. జిల్లాలో వాటర్ గణాంకాల ప్రకారం 12 మండలాల్లో 93 గ్రామాల్లో భూగర్భ జలాలు బాగా అడుగంటినవని, ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపుకు నీటి సంరక్షణ చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. డ్వామా అధికారులు నీటి సంరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో జిల్లాలో నీటి సంరక్షణ కార్యక్రమాలను పటిష్టంగా అమలు జరిగినేలా కృషి చేయాలన్నారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ ఎ . తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థ తో పాటు ఇరిగేషన్, గ్రామీణ మంచి నీటి సరఫరా, భూగర్భ జల శాఖలను సమన్వయం చేస్తూ డ్వామా కార్యాలయం లో జల శక్తి కేంద్రాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రం నుండి జిల్లాలో నీటి సంబంధిత సమస్యలతో పాటు నీటి సంరక్షణ కు చేపట్టే కార్యక్రమాలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. రాబోవు మూడు, నాలుగు నెలల్లో నీటి సంరక్షణ పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. జిల్లాలో చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన్ కల్పించడంతో పాటు నీటి సంరక్షణ కార్యక్రమాల్లో అన్నీ వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, భూగర్భ జల శాఖ డిడి విద్యా సాగర్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్ పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో అన్నదానం నిర్వహించిన గుత్తి మనోహర్ దంపతులు

పామూరు,అస్త్రం, మార్చి 22: నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో శనివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందుకు సహకరించిన దాతలు గుత్తి మనోహర్ ధర్మపత్ని రేణుక లను ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, భక్తులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విరుద్ధంగా చేస్తున్న ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణను వ్యతిరేకించండి



కందుకూరు అస్త్రం ప్రతినిధి : రాజ్యాంగ విరుద్ధంగా నిర్వహిస్తున్న ఎస్సీ వర్గీకరణలను వ్యతిరేకించాలంటూ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ కు అనుకూలంగా తీర్మానం చేయడాన్ని కందుకూరు డివిజన్ మాల ఉద్యోగల సంగమ్ మరియు మాల మహానాడు తీవ్రంగా వ్యతిరేకించిందని.అంబేద్కర్ విగ్రహం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి వర్గీకరణ రాజ్యాంగ విరుద్దమని, సుప్రీం కోర్ట్ తీర్పు అసంబద్ధమని వారు నినదించారు.దళితుల పై ప్రేమ ఉంటే 2లక్షల పైగా ఉన్న బ్యాగ్లాగ్ పోస్ట్ లను భర్తీ చేయాలని ఎస్సీ జనాభా ప్రాతిపదిక న రిజర్వేషన్ ల శాతాన్ని పెంచాలని ఆ పెంచిన శాతాన్ని ఎస్ సి లలో బాగా వెనుకబడిన ఎస్సీ ఉప కులాలకు ఇవ్వాలని మాల మహానాడు డిమాండ్ చేస్తున్నదన్నారు రాజ్యాంగ బద్దం కాని అణగారిన వర్గాల విభజన వారికీ ఉపయోగపడక పొగ వారి మధ్య అంతరాలను పెంచుతుందని మాల మహానాడు స్పష్టం చేసింది.ఈ కార్యక్రమం లో మాల మహానాడు, మాల విభజన సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్యాప్ -పొలంబడి లో భాగంగా సాగుచేసిన వరి పంట పరిశీలన

### మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్

చంద్రశేఖరపురం, అస్త్రం, మార్చి 22: రైతులు పంట పొలాలలో సస్యరక్షణ చర్యలు చేపట్టే ముందు పురుగు యొక్క ఆర్థిక సహనస్థాయి ( ఎకనామిక్ త్రెషోల్డ్ లెవెల్-ఈటిఎల్ ) బట్టి సస్యరక్షణ చర్యలు చేపడితే పురుగు మందుల వాడకం తగ్గి తదనగుణంగా సాగు ఖర్చు తగ్గడంతో పాటు నికర ఆదాయము పెరిగి పర్యావరణానికి హాని ఉండదని మండల వ్యవసాయ బి. సంపత్ కుమార్ తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని దర్శిగుంట పేట మరియు రేగులచెలక గ్రామాలలో సాగు చేసినటువంటి మినుము మరియు వరి పంటలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం వరి పంట పొట్ట దశ నుండి ఈనికి దశ వరకు ఉందని తెలిపారు. వరి పంటలో కాండం తోలుచు పురుగు ను గమనించడం జరిగిందని కాండం తొలిచేటటువంటి తల్లి పురుగు ఆకుల పైన గుడ్ల సముదాయమును పెట్టి పైన పసుపు రంగు ఊసు వల్లే కప్పబడి ఉండును, గుడ్ల నుండి వచ్చినటువంటి పురుగులు కాండం లోనికి ప్రవేశించి గుజ్జును తినడం వలన మువ్వ ఎండిపోయి సులువుగా ఊడి వస్తుంది అలాగే పూత దశలో తెల్ల కంకులు వస్తాయి కాండం దొలిచే పురుగు యొక్క ఆర్థిక సహనస్థాయి ఐదు శాతం చచ్చిన మువ్వలు లేదా ఒక చదరపు మీటరుకు ఒక తల్లి పురుగు లేదా ఒక గుడ్ల సముదాయమును గుర్తించిన వెంటనే నివారణ చర్యలు చేపట్టవలసిన అని తెలియజేశారు. కాండం తొలిచే పురుగు నివారణగాను కార్ట్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా ఫ్లూ బండి ఎమైడ్ 0.1 యంఎల్ లేదా క్లోరాంట్రనిలిప్రోలు 0.3 యంఎల్ ఏదో ఒక మందును లీటర్ నీటి కలిపి పిచికారి చేయవలెనని తెలియజేశారు.గ్యాప్- పొలంబడి లో సాగు చేసినటువంటి వరి పంటను పరిశీలించడం జరిగింది గ్యాప్ - పొలంబడి లో భాగంగా కాలిబాటలు తీసినటువంటి రైతు చట్టా రత్తయ్య గారు మాట్లాడుతూ ఈ కాలి బాటలు తీయడం వలన పురుగుమందులు మరియు ఎరువులు చల్లుకోవడానికి చాలా సులువుగాను, మరియు గాలి వెలుతురు బాగా తగిలి సుడిదోమ అనేది తక్కువగా రావడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు వి.చిరంజీవి రెడ్డి, ఎం వెంకటేశ్వర్లు మరియు రైతులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
ఆదివారం 23 -3-2025



# అర్జీదారుల సమస్యకు పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

## ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి

## సమావేశానికి ఆలస్యం గా వచ్చిన అధికారుల పై ఎమ్మెల్యే చురకలు

## కింది స్థాయి రెవిన్యూ ఉద్యోగుల పనితీరు మారాలి





కనిగిరి ఆస్త్రం ప్రతినిధి : అర్జీదారుల ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపెందుకే ప్రజా సమస్యల వేదికగా ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడమైనదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారంమండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులను స్వయంగా ఆయన స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం ఆర్జీరారులు ప్రతి సమస్యను ఆయా శాఖల అధికారులు పరిశీలించి త్వరితగతిన మార్గం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపకుండా ఆయా శాఖల కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకుంటే వారి నుంచి ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని తెలిపారు. ప్రజల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే సహించేది లేదని హెచ్చరించారు. త్వరలో నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేకంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొనడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశం జరుగుతున్నప్పుడు అధికారులు ఆలస్యంగా వస్తుండటంతో ఆ అధికారులను పిలిపించి ప్రజల సమస్యలు పరిష్కారం కోసం సమావేశం ఏర్పాటు చేస్తే ఆలస్యంగా ఎందుకు వస్తున్నారంటూ అధికారులకు చురకలు వేశారు. ఎంపీపీ దంతులూరి ప్రకాష్ మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి మండలంలో గ్రామాలలోని సమస్యలు పరిష్కరించుకునేందుకు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తుంటే గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కావడం లేదని, ప్రజల సమస్యలు పట్టనప్పుడు బాడీని రద్దు చేసుకుంటే తర్వాత వచ్చే వారైనా ప్రజల సమస్యలు పరిష్కరించుకుంటారని ఆ దిశగా చొరవ చూపాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ విషయమై సభ్యులు రహీం మాట్లాడుతూ తాము వచ్చి సమస్యల పరిష్కరించండి అని అధికారులను అడుగుదామంటే ఆ శాఖ అధికారులే సమావేశపు హాలులో కనపడనప్పుడు మేము ఎవరికి చెప్పి పరిష్కరించు కోవాలో అర్థం కాక ఉన్నామన్నారు. సర్పంచులకు, ఎంపీటీసీలకు గౌరవం ఇవ్వాలని అలాకాకుండా అధికారులు అశ్రద్ధ వహిస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై అధికారులు వారి పరిధిలో సమస్య పరిష్కారం అవుతుందంటే అవుతుందని కాకపోతే ఎలా పరిష్కారం చేసుకోవాలో అర్జీదారులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని అలాకాకుండా తిప్పుకోవద్దని సూచించారు. గతంలో రెవెన్యూ శాఖలో తప్పు చేసిన అధికారులు దానికి తగిన పనిష్మెంట్ ఈపాటికి అనుభవించడం జరిగిందని, ఆ విషయం గుర్తుంచుకొని కిందిస్థాయి రెవెన్యూ ఉద్యోగులు ప్రజల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. రాష్ట్ర విద్యా శాఖ మాత్యులు నారా లోకేష్ వచ్చే నెల 2 వ తేదీన నియోజకవర్గం పర్యటన చేయనున్నారని ఆ కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. పార్టీ లకు అతీతంగా సేవలు అందించడం జరుగుందని, రానున్న రోజులలో కనిగిరి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అందుకు అందరి సహకారం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ విశ్వనాథరెడ్డి, అటవీ శాఖ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ ఏవి రవిశంకర్, కనిగిరి ఎస్ ఐ టి శ్రీరామ్ తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన శ్రీ నారాయణస్వామి దేవస్థానం ఈవో

### అభివృద్ధి పనుల ఎస్టిమేషన్లు & ప్లాన్లు పరిశీలించిన ఎమ్మెల్యే

చంద్రశేఖరపురం,అస్త్రం, మార్చి 22: చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెంలో వేంచేసియున్న ఒక పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులలో భాగంగా నిర్మించనున్న మహాప్రాకారం మరియు నూతన ఆర్చి ఎస్టిమేషన్లు ప్లాన్లులను పరిశీలించుటకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి శ్రీ నారాయణ స్వామి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఎస్టిమేషన్లు మరియు ప్లాన్లు పరిశీలించి మహాప్రాకార మండపం నిర్మాణం మరియు జాతీయ రహదారి నుంచి దేవస్థానమునకు వచ్చే దారిలో ఆర్చి నిర్మాణం చేపట్టబోయే పనుల గురించి చర్చించి ఈవో నరసింహ బాబుకు పలు సూచనలు ఇవ్వటమైనది

# ఏసీబీ వలలో బిజినెస్ సంక్షేమ శాఖ పాఠశాల ప్రిన్సిపాల్



చీమకుర్తి ఆస్త్రం ప్రతినిధి: ఏసీబీ వలలో గిరిజన సంక్షేమ శాఖ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ చిక్కారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ప్రకాశం జిల్లా చీమకుర్తి పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ బాలుర పాఠశాల ప్రిన్సిపల్ ఎమ్ ప్రవీణ్ కుమార్ పాఠశాలలోని అవుట్సోర్సింగ్ ఉద్యోగికి జీతము బిల్లు వేసేందుకు 17,500 లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితులు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వారి సలహా మేరకు బాధితుడు ప్రిన్సిపాల్ కు లంచం ఇస్తుండగా ప్రిన్సిపాల్ సదరు నగదును తీసుకుంటుండగా నెల్లూరు ఏసీబీ డిఎస్పి , ఒంగోలు ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

# బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ లో “వెజిటబుల్ హాత్ డే





కందుకూరు అస్త్రం ప్రతినిధి : స్థానిక కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డు లో గల బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు శనివారం ప్రీ ప్రైమరీ విద్యార్థులు కూరగాయల ప్రదర్శనను చక్కగా నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతి విద్యార్థి కూరగాయలను ప్రదర్శించి వాటి పోషక విలువలు, అవి తీసుకోవడం వల్ల మానవాళి కి కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమాన్ని సందర్శించిన బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు కూరగాయల వినియోగాన్ని చక్కగా తెలియపరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కర రావు, బి.నరేంద్ర బాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాక్టర్లు మరియు ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు అస్త్రం ప్రతినిధి : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్న వేస్తుందని ఎమ్మెల్యే ఇంటికూరి తెలిపారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో చేవూరు, మోచర్ల మరియు చినలాటిరిపు పంచాయతీలకు పారిశుధ్య నిర్వహణ కొరకు నూతన ట్రాక్టర్లు మరియు ట్రైసైకిళ్లు పంపిణీ కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటించారు.స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా ట్రాక్టర్లు మరియు ట్రై సైకిళ్లను పంచాయతీలకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.గత ప్రభుత్వం పారిశుధ్య నిర్వహణను గాలి వదిలేసిందని విమర్శించారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో అగ్రగామి పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నట్లు వెల్లడించారు.ప్రతి నెల మూడవ శనివారం “స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్” కార్యక్రమం నిర్వహించి, ప్రజలకు పరిసరాల పరిశుభ్రత ఉంచుకోవాలని అవగాహన కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎమ్మార్వో స్వర్ణ మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు పార్టీ నాయకులు పొట్టేల మురళి గద్దగుంట శ్రీనివాసులు, మద్దసాని శ్రీనివాసులు, పోలుగొంగు కృష్ణ, మద్దసాని కృష్ణ, గొల్లప్రోలు హరిప్రసాద్, షేక్ బాబు, యానాదియ్య నూతలపాటి బుల్లయ్య ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం 23 -3-2025

# ప్రతి నీటి చుక్కనీ ఒడిసి పట్టండి

- ధరిత్రి గంటను జయప్రదం చేయండి
- భూగర్భ జలాలు పెంపొందించండి
- సమస్థ జీవరాశినీ కాపాడండి
- భాస్కర్ రావు, ఏపి కాలుష్య నియంత్రణ మండలి

విశ్రాంత చీఫ్ ఇంజనీర్ భాస్కరరావు





దేవరాపల్లి, ( విశాఖపట్నం) అస్త్రం ప్రతినిధి : ప్రతి నీటి చుక్కనీ ఒడిసి పట్టండి అని ఎపి కాలుష్య నియంత్రణ మండలి విశ్రాంత చీఫ్ ఇంజనీర్ కోరారు. శనివారం మధ్యాహ్నం మాధవధార లోని గంగ గోదావరి అపార్ట్మెంట్స్ ప్రెసిడెంట్ ఎర్రయ్య, మహిళ వాకర్స్ క్లబ్ మాధవధార అధ్యక్షురాలు కే మాధవి కార్యదర్శిల అధ్యక్షతన గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం నేతృత్వంలో ప్రపంచ జలవనరుల దినోత్సవం, ధరిత్రి గంటను నిర్వహించారు. ఈ సందర్భంగా పిచ్చుకల కోసం గూళ్ళు ఏర్పాటు చేయడం, ధాన్యం కంకుల కుచ్చులు తయారీ, మట్టి పాత్రలో పక్షులు వన్యప్రాణులు కోసం నీరు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెంగళూరు పరిస్థితి ఎక్కడా రాకూడదు అన్నారు. ప్రతి ఒక్కరూ భూగర్భ జలాలు పెంపొందించండి అని కోరారు. ధరిత్రి గంటను జయప్రదం చేయాలన్నారు. పర్యావరణ హితంగా జీవించాలని పిలుపునిచ్చారు. సమస్థ జీవరాశినీ కాపాడండి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ సూర్య కళ మాట్లాడారు. మినయేచర్స్ ఎక్స్పర్ట్ రమాదేవి, గ్రీన్ వాలంటీర్ జె రాజేశ్వరి పిచ్చుకల కోసం ధాన్యపు కంకులు గుత్తులు, తోరణాలు తయారు చేయడం గురించి శిక్షణ ఇచ్చారు. గ్రీన్ వాలంటీర్ జె రవి తేజ పిచ్చుకలు కోసం గూళ్ళు ఏర్పాటు చేయడం, పక్షులు వన్యప్రాణులు కోసం నీరు అందుబాటులో ఉంచాలని కోరారు. వనమాలి ప్రతినిధి సాయి సుధా, కోశాధికారి ఎం శేషమని, ఎడిటర్ శిరీష, రామారావు, ఎం. వి రమణ, ఎం.చంద్రిక, నీరజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే ముప్పిడి




కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం కిసాన్ మేళా 2025 శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొవ్వూరుశాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆర్గానిక్ పంటల స్టాల ను పరిశీలించారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ అరటి, దుంప పంటలో మెరుగైన పరిశోధన జరుపుతున్నారని రైతులు ఈ సేవలు వినిపించుకోవాలని దొండపాదు పందిట్లకు ఎకరాకు లక్ష రూపాయలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని 90 శాతం సబ్సిడీతో డిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పిస్తుందని రైతు రథం పేరుతో ట్రాక్టర్లు సబ్సిడీపై రైతులకు ప్రభుత్వం ఇస్తుందని ప్రదర్శన చూపించిన యాంత్రికరణ సాధనలను ఉపయోగించి రైతులు కూలీలు కొరతను అధిగమించవచ్చని గవర్నమెంట్ పరంగా రైతులకు సబ్సిడీ 5 ఎకరాలనుంచి 10 ఎకరాల రైతులకు సబ్సిడీ అందే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు రైతులు ముందుకు రావాలని పతి రైతు సేంద్రీయ వ్యవసాయ అవలంబించాలని ఆరోగ్య భద్రతను సాధించాలని రైతులకు కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని తెలియజేశారు. డాక్టర్ పి లలిత కామేశ్వరి కిషన్ మేళం ప్రారంభిస్తూ పరిశోధన స్థానం ప్రగతిని ముందుగా సభ్యులకు తెలియజేశారు అరటి మరియు దుంప పంటలు యజమానులు సస్యరక్షణ పద్ధతులపై పరిశోధన చేపడుతున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయం ఉప కులపతి డి గోపాల్ మాట్లాడుతూ వ్యవసాయరంగం కంటే ఉధ్వన పంటలో ఉత్పత్తి, ఉత్పాదక మన రాష్ట్రంలో ఎక్కువగా ఉండదని తెలియజేశారు. విశ్వవిద్యాలయం విస్తారణ సంచాలకులు డాక్టర్ బి గోవిందరాజులు మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాలుగా పరిశోధన స్థానంలో అభివృద్ధి చేసిన యాజమాన్య పద్ధతులు సస్యరక్షణ పద్ధతులపై శిక్షణ కార్యక్రమలు చేస్తామని ప్రకృతి వ్యవసాయం మరియు సేంద్రియ వ్యవసాయం మీద దీర్ఘకాలిక పరిశోధనలు చేపట్టామని ఆయన కోరారు. కిసాన్ మేళా 2005లో ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ ఉద్యాన పరిశోధన స్థానాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 400 మంది రైతులు పాల్గొన్నారు. అంబాజీపేట,పందిరి మామిడి, పెద్దాపురం మరియు కెవికె వెంకటరమణ గూడెం ఉద్యాన పరిశోధన స్థానం కొవ్వూరు శాస్త్రవేత్తలు సిబ్బంది మరియు దిసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయి చౌదరి, మద్దిపట్ల శివరామకృష్ణ, సురపనేని చిన్ని, రంజిత్ కుమార్ దాయన రామకృష్ణ ఎంపీపీ కాకర్ల నారాయణ జడ్పిటిసి బొంత విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రతి గ్రామం లో ప్రార్ధన మందిరాలు ఉంటాయి.కానీ పాఠశాలలు ఉండవు

గుడులు లేని గ్రామలు ఉన్నాయా.

బడులు లేని గ్రామాలు అనేకం.

ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలి.

చిన్నారులకు అందుబాటులో పాఠశాల ఉంచాలి.



దుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి: అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన గ్రామాల పాఠశాలల విలీనంతో పలు గ్రామాల విద్యార్థులు పాఠశాలలకు చేరుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారు. పాఠశాలలో అనేక సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వాలు స్వ గ్రామానికి అందుబాటులో పాఠశాలలు ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. అలా ఉన్న ఎడల విద్యార్థులకు పాఠశాల చేరుకోవడానికి అనువైన సమయంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుంది. విద్యార్థులు దూర పాఠశాలలకు నడిచి వెళ్లి చదువుకోవాలి అంటే పిల్లలు అలిసిపోయి నీరసంగా ఉండి చదువు మీద దృష్టి పెట్టలేరు. దీనికి తోడు పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా డుమ్మా కొడతారు డ్రాపౌట్స్ సంఖ్య పెరుగుతుంది.పాఠశాల విలీన నిర్ణయం గత వైసీపీ ప్రభుత్వం తీసుకోవటం వల్ల దుంబ్రిగుడ మండలంలో ఉన్న నేరుడు వలస ఎమ్.పి.పి.పాఠశాల విలీనం చేయటంతో విద్యార్థులు తూ టంగి ఎం పి పి పాఠశాల నుండి మూడు కిలోమీటర్ల కాలి నడకన నేరేడు వలస రాకపోకలు కొనసాగిస్తూన్నట్లు వాపోతున్నారు. అధికారులు ప్రభుత్వాలు స్పందించి చిన్నారులకు అందుబాటులో ఉండే విధంగా పాఠశాలలను కొనసాగించాలని పిల్లల తల్లి దండ్రులు గిరిజన సంఘాలు కోరుతున్నాయి . ప్రభుత్వాలు ప్రతి ఒక్క పథకాన్ని నేరుగా డోర్ డెలివరీ చేస్తున్నా రోజులు ప్రతి గ్రామంలో ప్రార్థన మందిరాలు గుడులు అందుబాటులో ఉన్నాయి కానీ చిన్న పిల్లలు చదువుకునే బడులు మాత్రం అందుబాటులో ప్రభుత్వాలు ఇవ్వటం లేదు. పాఠశాలల విలీనం తో విద్యార్థులతో పాటు చదువుకున్న నిరుద్యోగులు ఉపాధి లేకుండా నష్టపోతున్నారు. ఇకనైనా ప్రభుత్వాలు అధికారులు అలోచించి సరైన నిర్ణయం తీసుకుంటారని పిల్లల తల్లిదండ్రులు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వమైన సరైన నిర్ణయం తీసుకునీ విద్యార్థుల కు న్యాయం చేస్తుందని అందరూ భావిస్తున్నారు.తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కూటమి ప్రభుత్వమైన సరైన నిర్ణయం తీసుకుంటుందని అందరూ భావిస్తున్నారు.




# ఏప్రిల్ ఒకటి నుండి పాలతిన్ విక్రయిస్తే వేస్తే చర్యలు :కార్యదర్శి సన్యాసిరావు

చీడికాడ అస్త్రం ప్రతినిధి: ఏప్రిల్ ఒకటి నుండి మండల కేంద్రంలో పాలథిన్ సంచులు విక్రయించిన వినియోగించిన చర్యలు తప్పవని చీడికాడ పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు శనివారం ఆయన మండల కేంద్రంలోని దుకాణదారులకు హెచ్చరిక నోటీసులు జారీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా,చీడికాడ మండలం, చీడికాడ గ్రామంలో దుకాణదారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ ఒకటి నుండి ప్లాస్టిక్ నిషేధం అమలు జరుగుతుందన్నారు.చీడికాడ గ్రామంలో ఉన్న దుకాణదారులు ప్లాస్టిక్ వస్తువులు, గ్లాసులు, పాల్తీన్ కవర్లు, ప్లాస్టిక్ స్పూన్లు, పాల్తీన్ కవర్లు ఉండే ప్లేట్లు షాపులు, టిఫిన్ షాపులలో, భోజన హొటల్లో వినియోగించారదని , ప్లాస్టిక్ వస్తువులు ఏ షాపులో అయిన వినియోగించినట్లు అయితే వారికీ రూ.1000/-లు జరిమానా విధించబడునని. లేదా వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

# పాఠశాలల విలీనం తో అష్ట కష్టాలు పడుతున్న విద్యార్థులు.

స్పందించనిప్రజాప్రతినిధులు,.. చోద్యం చూస్తున్న అధికారులు

దుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి. అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన గ్రామాల పాఠశాలల విలీనంతో పలు గ్రామాల విద్యార్థులు పాఠశాలలకు చేరుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారు. పాఠశాలలో అనేక సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వాలు స్వ గ్రామానికి అందుబాటులో పాఠశాలలు ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. అలా ఉన్న ఎడల విద్యార్థులకు పాఠశాల చేరుకోవడానికి అనువైన సమయంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుంది. విద్యార్థులు దూర పాఠశాలలకు నడిచి వెళ్లి చదువుకోవాలి అంటే పిల్లలు అలిసిపోయి నీరసంగా ఉండి చదువు మీద దృష్టి పెట్టలేరు. దీనికి తోడు పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా డుమ్మా కొడతారు డ్రాపౌట్స్ సంఖ్య పెరుగుతుంది.పాఠశాల విలీన నిర్ణయం గత వైసీపీ ప్రభుత్వం తీసుకోవటం వల్ల దుంబ్రిగుడ మండలంలో ఉన్న నేరుడు వలస ఎమ్.పి.పి.పాఠశాల ను గత వై సి పి ప్రభుత్వం విలీనం చేయటంతో సుమారు 30మంది విద్యార్థులు తుటంగి ఎం పి పి పాఠశాల నుండి మూడు కిలోమీటర్ల కాలి నడకన నేరేడు వలస రాకపోకలు కొనసాగిస్తున్నామని వాపోతున్నారు. అధికారులు ప్రభుత్వాలు స్పందించి చిన్నారులకు అందుబాటులో ఉండే విధంగా పాఠశాలలను కొనసాగించాలని కోరుతున్నారు. నేడు ప్రభుత్వాలు ప్రతి ఒక్క పథకాన్ని ప్రజల చెంతకు నేరుగా డోర్ డెలివరీ చేస్తున్నారు ప్రతి గ్రామంలో చర్చిలు ప్రార్థన మందిరాలు అందుబాటులో ఉన్నాయి కానీ చిన్నారి విద్యార్థులు చదువుకునే బాడీలో మాత్రం అందుబాటులో ప్రభుత్వాలు కొంచెం ఇవ్వటం లేదు ఈ విలీనం తో విద్యార్థులతో పాటు చదువుకున్న నిరుద్యోగులు ఎంతో నష్టపోతున్నారు పై విషయాలను క్షుణ్ణంగా గ్రహించి ప్రభుత్వాలు అధికారులు సరైన నిర్ణయం తీసుకుంటారని పిల్లల పాఠశాలల విలీనం తో అష్ట కష్టాలు పడుతున్న విద్యార్థులు.

# వనగుమ్మ లో ప్రజా చైతన్య యాత్ర

ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి: సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా శనివారం కిరంబో గ్రామంలో సిపిఎం పార్టి ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ సభ్యులు కె శంకర్ రావు మాట్లాడుతూ కిరంబో గ్రామం ఈ గ్రామంలో పివిటిజి కులం కుటుంబం 45 కుటుంబాలు ఉన్నాయి ఈ ఊరిలో రోడ్డులేదు రోడ్డు సౌకర్యం లేక గర్భణి బాలింత లూ జ్వరాలు జబ్బులు ఉన్న ఆసుపత్రి కి తీసుకువెలుటకు చాల ఇబ్బంది పడుతున్నా మని గతంలో 2024లో జిల్లా కలేక్టర్ దృష్టి కి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అయినా ఇప్పటిదాకా స్పందించపోడం చాల బాదకరం ఇప్పుటి కైన మా గ్రామం లో పి వి టి జి గ్రామలకు ప్రభుత్వం పిఎం జన్మన్ నిధులు ద్వారా రోడ్డు మంజూరు చేయాలి,లేని ఏడాల చలో జిల్లా కలెక్టర్ ముట్టడి చేస్తామని ఈ సందర్బంగా హెచ్చరించారు.



సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం 23 -3-2025




# కేజీబీవీలు పిలుస్తున్నాయ్...

## రండి.చేర్పించండి : ప్రిన్సిపాల్ భారతి

చీడికాడ అస్త్రం ప్రతినిధి : బాలికల భద్రత, భవిత, భరోసాన్నిచ్చే కేజీబీవీల్లో మీ పిల్లల్ని చేర్పించండని చీడికాడ కేజీబీవీ ప్రిన్సిపల్ భారతి కోరారు. చీడికాడ కేజీబీవీ పాఠశాలలో 6 మరియు 11వ తరగతులు (ఎంపీసీ గ్రూప్) కొరకుఆన్ లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ ( బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బి.పి. ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కి పరిగణింపబడతాయన్నారు. ఈ దరఖాస్తు https://apkgbv.apcfss.in/ సైట్ ద్వారా పొంద వచ్చుని. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చని ఆమె తెలిపారు.

# ముగ్గురు ఉపాధ్యాయులకు పదోన్నతులు

## ప్రధానోపాధ్యాయులు రమణమూర్తి



చీడికాడ అస్త్రం ప్రతినిధి : మండలంలోని కొనాం పంచాయతీ కేంద్రంలో గల గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించాయని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ యు వీ రమణమూర్తి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉపాధ్యాయులకు కొనసాగుతున్న ఆర్ శ్రీనివాసరావు, డి గౌరీ ప్రసాద్ లకు ఇటీవల జరిగిన ప్రమోషన్ కౌన్సిలింగ్ లో ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు లభించాయని, సిహెచ్ జగన్నాథం కు ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతి లభించిందన్నారు. ఆర్ శ్రీనివాసరావుకు పాడేరు మండలంలోని డోకులూరు గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత పాఠశాలకు, డి గౌరీ ప్రసాద్ కు అల్లూరి జిల్లా కొయ్యూరు గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత పాఠశాలలో నియమించగా జగన్నాథం మాస్టారుకు విమాడుగుల మండలంలోని తాటిపర్తి గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత పాఠశాలకు బదిలీ అయిందన్నారు. విద్యా సంవత్సరం ముగుస్తున్న సందర్భంగా వీరు వీధుల్లో చేరి, మరలా ఇక్కడే విధులు నిర్వహిస్తారని, విద్యా సంవత్సరం ముగిసిన అనంతరం వీరికి బదిలీ అయిన స్థానాల్లో విధులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అయితే పదోన్నతులతో బదిలీ అయిన స్థానాల్లో ఎస్ఏ తెలుగుకు ఏత్రినాధ రావు, ఎస్ ఏ ఎం ఎస్ కు వి బాలకృష్ణ, ఎస్ ఏ ఎస్ ఎస్ కు ఎస్ ఈశ్వరరావు ఉన్న నియమిస్తూ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. వీరు విధుల్లో చేరినప్పటికీ విద్యా సంవత్సరం ముగిసే వరకు ప్రస్తుతం వారు ఎక్కడి నుండి వచ్చారో అక్కడే విధులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

# తాటిపర్తి బాలికోన్నత పాఠశాలకు హెచ్ఎం గా జగన్నాథం



వి మాడుగుల అస్త్రం ప్రతినిధి : అనకాపల్లి జిల్లా వి మాడుగుల మండలంలోని తాటిపర్తి గిరిజన సంక్షేమ శాఖ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల హెచ్ఎం గా సిహెచ్ జగన్నాథం ను నియమిస్తూ అల్లూరి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. చీడికాడ మండలంలోని కోణం గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో డిప్యూటీ వార్డెన్ గా కొనసాగుతున్న జగన్నాథం ఇటీవల జరిగిన ప్రమోషన్ కౌన్సిలింగ్ లో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గా పదమటి లభించడంతో ఆయనను తాటిపర్తి పాఠశాలకు నియమించారు.

# సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర



కే. కోటపాడు,అస్త్రం ప్రతినిధి: కె.కోటపాడులో సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా పర్యటించారు. బుడగ జంగాల కాలనీలో రోడ్డుకు ఇరువైపులా చెత్త నిండు ఉండడం వలన మురుకు నీరు నిలువ ఉండుట వలన దోమల ఎక్కువగా ఉన్నాయని ఆ కాలనీ చివరి భాగమును ప్రాథమిక పాఠశాల అంగన్వాడి భవనం స్కూల్ చిన్నపిల్లలు ఆరోగ్యానికి ఇబ్బందిగా ఉంటుందని కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు, అంతేకాకుండా విద్యుత్ బిల్లులు 400 నుండి 2000 రూపాయలు 900 రూపాయల పైన విద్యుత్తు చార్జీలు భారాలు పడుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గండి నాయన బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత ప్రభుత్వం మీద బాదుడే బాధని కార్యక్రమం నిరసనగా రాష్ట్రమంతా చేపట్టిందని. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి బాదుడు బాదుడిగా ఉందని, పెరిగింది నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని, సామాన్య ప్రజలు బతకడానికి ఇబ్బందిగా పడుతున్నారని ఆయన ధరలు తగ్గించాలని, సూపర్ సిక్స్ పథకాల అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కె కోటపాడు రామాలయం వద్ద మూడు అంగన్వాడి సెంటర్లలో మురికినీరు నిలువ ఉండుట వలన, అంగన్వాడీ పిల్లలకు మరియు అక్కడ నివసిస్తున్న ప్రజలకు నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు మలేరియా టైఫాయిడ్ జ్వరాలు బారిన పడుతున్నారని, వెంటనే కాలు వు లు శుభ్రపరిచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, సచివాలయ పంచాయితీ కార్యదర్శి గారు దోమల భారీ నుండి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనిఅ న్నారు. పూసల వీధి, శ్రీకృష్ణుడు గుడి దగ్గర, పది కుటుంబాల వారికి మంచి నీళ్లు రావడం లేదని,రెల్లి వీధి, విశ్వబ్రాహ్మణ చిన్న వీధి, మంచినీరు కొళాయిలు సరిగా రావడం లేదని, ఎస్సీ కాలనీలో వీధిలైట్లు గత మూడు నెలల నుండి వెలుగుటిలేదని కాలనీవాసులు అన్నారు, ఈ ప్రభుత్వం 60 సంవత్సరాలునిండిన వారికి వికలాంగులకు, చేతి వృత్తి దారులకు పింఛన్లు వెంటనే ఇవ్వాలని, బుడగ జంగాల కాలనీలో రెండు కుటుంబాలకు ఇళ్ల స్థలం ఇల్లు ఇవ్వాలని, వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మండల నాయకులు ఎర్రదేముడు, వ నము సూర్యనారాయణ మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు 35 కోట్లు బకాయిలు వెంటనే ఇవ్వాలని, జీడి పిక్కలు కేజీ ?200 రైతు భరోసా కేంద్రాల ద్వారాకొనుగోలు చేయాలని ,ఈ సమస్యలపై సోమవారం 24వ తేదీన ఎమ్మార్వో ఆఫీస్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలను కోరారు, కార్యక్రమంలో అప్పారావు, శ్రీ శ్రీ రాములు, పైడితల్లమ్మ, కోటి, సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులపై బహిరంగ విచారణ

## మండల ప్రత్యేక అధికారి ఎస్ మంజులవాణి



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారి ఎస్. మంజులవాణి సమక్షంలో శనివారం బహిరంగ విచారణ జరిగింది. ఇందులో భాగంగా తెనుగుపూడిలో తమ భూమి అన్యాక్రాంతమయ్యిందంటూ బవిరిశెట్టి అప్పలస్వామి, శరన్న కుటుంబీకులు చేసిన ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ విచారణకు ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు ఫిర్యాదుదారులు తో పాటు భూమిసాగు చేస్తున్న రైతుల్ని శనివారం విచారణ చేశారు. ఇరువర్గాల దగ్గరున్న రికార్డుల్ని ప్రత్యేక అధికారితో పాటు తహసీల్దారు పి. లక్ష్మీదేవి క్షుణ్ణంగా పరిశీలించారు. ఇరువర్గాల వారి వాదనలు విన్నారు. తమ పూర్వీకులు తామరపల్లి సత్యనారాయణ అనే ఆశామీ నుంచి కొనుగోలు చేసిన భూమిని అదే గ్రామానికి చెందిన కొంత మంది ఆక్రమించారంటూ బవిరిశెట్టి శ్రీను తదితరులు తమ దగ్గరున్న ఆధారాలను చూపిస్తూ తన వాదన వినిపించారు. కాగా తాము అదే భూమిని 1987కి ముందు ఇతరుల నుంచి తాము కొనుగోలు చేశామంటూ తమ దగ్గరున్న ఆధారాలను కాటిపాము అప్పారావు, దాసరి రాజునాయుడు, కాపిశెట్టి వెంకటరావు తదితరులు విచారణ అధికారులకు చూపించారు. ఇరువర్గాల వాదనలు విన్నామని విచారణ నివేదిక కలెక్టరుకు పంపిస్తామని విచారణ అధికారులు పేర్కొన్నారు. కాగా గరిసింగి వీఆర్ఎస్ఐ మృతి చెందగా ఆ పోస్టు తమకే ఇవ్వాలంటూ ఇద్దరు వ్యక్తులు చేసిన ఫిర్యాదుపైన విచారణ చేశారు.

# జల్జీవన్ దినోత్సవం సందర్భంగా పారంపండ్ ప్రారంభం

## గుండ్ల రఘువంశి

చింతపల్లి అస్త్రం ప్రతినిధి: అల్లూరిసీతారామరాజు. జిల్లా జీకే వీధి మండలం వంచుల పంచాయితీ ఈతలబంద గ్రామం లో ఉపాధి హామీ పథకం పారంపండు (చెరువు ) జలజీవన్ దినోత్సవం సందర్భంగా కొబ్బరకాయ కొట్టి. పనులను ప్రారంభించారు.వంచుల సర్పంచ్ వనపల కాసులమ్మ, ఎంపీపీ బోయిని కుమారి గ్రామస్తులు, కూటమి నాయకులు,జనసేన పార్టీ సీనియర్ ,నాయకులు గుండ్ల రఘువంశీ,అరడా కోటేశ్వరరావు,టీడీపీ పోతూరు కొడబాబు, మండల ప్రధాన కార్యదర్శి యూత్ అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు భూత్ ఇంచార్జ్ ముర్ల .భూపతి వైసీపీ నాయకులు .వనపల రాజేష్, పోతురు. గంగరాజు, ఉపాధి హామీ సిబంది ఏపీవో చల్లంగి రాంప్రసాద్, టి ఏ శివ, వీఆర్పీ బూడిద .వెంకట్రావు, మర్రి కాంతారావు పాల్గొన్నారు.



# మామిడిపల్లిలో పారిశుద్ధ్య నిర్మూలనపై అవగాహన



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని మామిడిపల్లి గ్రామ పంచాయతీలో శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, డి ఎల్ డి ఓ మంజుల వాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ ని వాడటం వలన ఎన్ని అనారోగ్య సమస్యలు వస్తాయో వాటి గురించి ప్రజలకు వివరించారు. పాన్ షాప్ , టిఫిన్ సెంటర్లో సానిటేషన్ పై అవగాహన కల్పించారు. మరుగుదొడ్లు కూడా ప్రతి ఒక్కరూ ఉపయోగించాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయం సిబ్బంది పనితీరుపై రివ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం వి సువర్ణరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎ ఈ చంద్రశేఖర్, హౌసింగ్ ఏ ఈ తేజ, వెలుగు ఏపీఓ ఎస్. ప్రభాకరరావు, పంచాయతీ కార్యదర్శి శివ, మండల స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ విపివి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారం పాండ్ పనులను ప్రారంభించిన బోనింగి సత్యవతి



కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం డౌనూరు గ్రామంలో రైతు పోలోజి చిట్టమ్మ భూమీలో ప్రపంచ జల దీనోత్సవ సందర్భంగా మహాత్మా గాంధీ ఉపాధీ హామీ పథకం ద్వారా పారం పాండ్ పనులను కూటం ప్రభుత్వం నేతలు ప్రారంభించారు.కొయ్యూరు మండల మహిళ అధ్యక్షురాలు బోనంగి సత్యవతి, కూటమి నాయకులు రీమల జగన్, తోకల దేవి,సురేష్ పట్నాయక్ వైసిపి స్థానిక సర్పంచ్ పొట్టిక భవాని,వైసిపి మండల అధ్యక్షులు అప్పారావు చెతులు మీదుగా ప్రారంభించారు. పంచాయితీ సెక్రటరీ,పిసా కమిటీ సభ్యులు, కూటమి నాయకులు వీఆర్పీ లు గ్రామ ప్రజలు,వెతనదారులు తదితరులు అందరు పాల్గొన్నారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ జల దీనోత్సవ సందర్భంగా, పారం పాండ్ భూమీ లోని వనరులు ప్రపంచ నీటి దినోత్సవ ఐరాస జరిపే వార్షిక దినోత్సవం దీన్నీ ఎటా మార్చి 21న జరుపుతారని ఇది మంచినీటి ప్రాముఖ్యత ను ప్రతి ఒక్కరూ పారిశుధ్యం, మరియు పరిశుభ్రతమైన నీరు అందుబాటులో ఉండాలని అబివృద్ధి లక్ష్యం గా వనరులు రక్షించుకోవాలని తెలిపారు.